


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి



సోమవారం 13 అక్టోబర్ 2025 4 పేజీలు




# అంగట్లో అంగన్వాడీ కోడిగుడ్లు









### - కిరాణా దుకాణంలో అంగన్వాడి కోడి గుడ్లు అమ్మకాలు
### - వినియోగదారుల చేతుల్లో కుళ్ళిపోయిన గుడ్లు

సూర్య కమ్మర్ పల్లి

ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పౌష్టికా ఆహారం గర్భిణీలు,బాలింతలు, చిన్నపిల్లలకు అందని ద్రాక్షల మారింది.మండల కేంద్రంలో ఒక కిరాణా దుకాణంలో అంగన్వాడి గుడ్లు జోరుగా విక్రయిస్తున్నారు, కాగావినియోదారుడు భగత్ సింగ్ కాలనీ సమీపంలో గల ఒక కిరాణం దుకాణంలో 10 పైగా కోడిగుడ్లను కొనుగోలు చేయగా ఆ గుడ్లు మొత్తం కుళ్ళిపోయి చెడు వాసన రావడం జరిగింది. ఇదేంటని కిరణా దుకాణం యజమానిని దగ్గరికి వెళ్లి కొనుగోలు చేసిన వ్యక్తి గట్టిగా ప్రశ్నించగా ఇవి అంగన్వాడి గుడ్లని, కేంద్రానికి సంబంధించిన కొందరు మాకు అమ్మారని సమాధానం ఇచ్చారు. 2లో

## మాలల హక్కుల సాధనకు కృషి చేస్తా

### - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మాలలకు 12 నుంచి 18 శాతం రిజర్వేషన్ వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి,ఏఐసీసీ దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు.జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్‌లో ఉన్న ఫంక్షన్ హాల్?లో వెంకట స్వామి జయంతి,మాలల ఐక్య వేదిక సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మాలలంతా ఐక్యంగా నిలబడి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. తన తండ్రి జయంతి వేడుకలు జిల్లాలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.పొన్నం, లక్ష్మణ్ ఎపిసోడ్‌లో నేను లేను..ఎమ్మెల్యేలక్ష్మణ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేసిన సమయంలో తాను స్టేజీ నుంచి వెళ్లిపోవడం జరిగిందని మంత్రి వివేక్ అన్నారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వివరించారు. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని, మాలల అభివృద్ధి కోసం(మిగతా 2లో)





## జనావాసాల మధ్య పటాకుల దుకాణాలు..

### - ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు?

.సూర్య ఇందూర్

.నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జనావాసాల మధ్యనే పటాకుల హెూల్ సేల్ దుకాణాలు నడుస్తున్నాయి.నిజామాబాద్ నగరంలోని ప్రధాన హెూల్ సేల్ మార్కెట్ అయిన కిషన్ గంజ్, కుమార్ గల్లి ప్రాంతాల్లోనే ఇవి ఉండటం విశేషం. నిత్యం రద్దీ ఉండే ప్రాంతాల్లో పటాకుల హెూల్ సేల్ దుకాణాలు చాలా ఏళ్ళుగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏడాది నిజామాబాద్ పోలీసు శాఖ నుంచి టపాకాయల విక్రయాలపై విడుదల చేస్తున్న ప్రెస్ నోట్ ఒకేరకంగా ఉంటుంది. అందులో ఏమాత్రం మార్పు ఉండటం లేదు.నిజామాబాద్ జిల్లా పోలీస్ (మిగతా 2లో)

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

### - పట్టించుకోని మున్సిపల్ అధికారులు
### - భారీ వర్షాలతో రోడ్లన్నీ కాలువలు

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు డ్రైనేజీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మున్సిపల్ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను మున్సిపల్ అది కారులు పట్టించుకున్న పాపాన పోలేదు. డ్రైనేజీ వ్యవస్థ ఇసుక మేటలు వేసింది. కాలువలు కనిపించకుండా కాలువల్లో ఇసుక నిండిపో యింది. కామారెడ్డి మున్సిపల్ డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది. పూర్తిగా మురికి కాలువలు ఇసుకతో నిండిపోయాయి. డ్రైనేజీ వ్యవస్థలో నీరు పారడం లేదు. ఇసుక మేటలు వేసి చెత్త (మిగతా 2లో)





# అంగట్లో అంగన్వాడి కోడి గుడ్లు

**సూర్య కమ్మర్ పల్లి**

**- పక్కదారి పడుతున్న అంగన్వాడి గుడ్లు**

చిన్నపిల్లలకు గర్భిణీలకు, బాలింతలకు అందాల్సిన కోడిగుడ్లు మండల కేంద్రంలోని ఒక కిరాణా దుకాణంలో జోరుగా అమ్మకానికి పెట్టారు. అంగన్వాడి సెంటర్ లో ఉండాల్సిన కోడిగుడ్లు కిరాణా దుకాణంలోకి దొంగ దారిన చేరుతున్నాయి. అంగన్వాడి గుడ్లను గుర్తుపట్టే విధంగా దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం గుడ్లపై ప్రతి నెల ఒక ప్రత్యేక రంగులు వేసి సెంటర్లకు సరఫరా చేస్తున్నాయి,కానీ గుడ్లను గుర్తు పట్టకుండా యజమానీ చాలా తెలివిగా గుడ్లపై ఉన్న రంగులను సబ్బు నీటితో లేదా సరుపు నీటితో శుభ్రం చేసి బహిరంగంగా విక్రయాలు చేస్తున్నాడు. పిల్లలకు గర్భిణీలకు అందాల్సిన గుడ్లు పౌష్టిక ఆహారం పక్కదారి పట్టి కిరాణా దుకాణాలోకి చేరుతున్నాయి.

**వెంకటేష్ కమ్మర్ పల్లి**

నేను గత కొన్ని రోజులుగా కిరాణా దుకాణంలో కోడిగుడ్లు ఈ యొక్క కిరాణా దుకాణంలో కొంటున్నాను. ఎప్పుడు కూడా మాకు ఈ అంగన్వాడి సెంటర్ కి సంబంధించిన కోడిగుడ్లు ఇచ్చేవారు అవి మొత్తం కుళ్ళిపోయి చెడువాసన రావడం జరిగింది. వాటిని తీసుకెళ్లి ఇదేంటి అని కిరాణా దుకాణం సంబంధించిన యజమానిని వెళ్లి గట్టిగా ప్రశ్నించగా ఆ గుడ్లకు బదులు వేరే గుడ్లు ఇస్తామని సమాధానం చెప్పారు. దీనికి కారణం పర్యవేక్షణ లోపమని వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని కొనుగోలుదారుడు వెంకటేష్ కోరడం జరిగింది..

# అస్త వ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

**(మొదటి పేజి తరువాయి)**

చెదారంతో మురికి కాలువలు నిండిపోయాయి.మురికి కాలువలు కనపడకుండా ఇసుక మేటలు వేసాయి. మురికి కాలువలు పూర్తిగా చెత్తా చెదారంతో కూరుకు పోయా యి.పూర్తిగా మురికి కాలువలు కనిపించడం లేదు. కాలువలు చెత్తతో నిండిపోవడంతో మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. పారిశుద్ధ్య అధికారులు మున్సిపల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. కనీసం మున్సిపల్ అధికారులు వాటి చూసిన పాపన్న పోలేదనే విమర్శలు వస్తున్నాయి.డ్రైనేజీ లలో మురికి నీరు పారడంలేదు. పిచ్చి మొక్కలు, ఇసుక, చెత్తాచెదారంతో కాలువలు నిండిపోయాయి. మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి.ఇసుక తో నిండి ఉండడంతో రోడ్లపై మురికి పారుతున్నా కనీసం అధికారులు వాటి చూసిన పాపన్న పోలేదనీ తీవ్ర విమర్శలు వస్తున్నాయి. డ్రైనేజీలలో నీరు పారడం లేదు. ఇసుక మెటలు వేసి నిండుగా ఉన్నాయి. కామారెడ్డి పట్టణంలో మున్సిపల్ పాలకవర్గం లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదులు చేసిన మురికి నీరు, రోడ్ల రిపేరు, విద్యుత్ సరఫరా పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. సంబంధిత శాఖ అధికారులు కనీసం సమయపాలన పాటించ కుండా తమ విధులు నిర్వర్తించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. అడిగేవారు లేరు అన్నట్లుగా కమి షనర్ మాటలు వినకుండా ఇష్టరాజ్యాం గా వ్యవహరిస్తున్న తీరు కామారెడ్డి ప్రజలను అనేక రకాలుగా కష్టాలపాలు చేస్తుంది. అధికారులు డ్రైనేజీని పరిశీలించకపోవడంతో మురికి నీటితో పట్టణవాసులుతీవ్ర అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి ఏర్పడింది.దీనిపై కామారెడ్డి మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో పాటు కలెక్టర్ ముందు వినయంగా తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో వార్డుల వారీగా ఎక్కడి చెత్త తో పాటు అక్కడే ఉన్న పరిస్థితి ఏర్పడింది. కనీసం ఏ వార్డు ఎక్కడుందో కమిషనర్ రాజేందర్ రెడ్డి కి తెలియడం లేదు. మున్సిపల్ అధికారులు సిబ్బంది,తూతు మంత్రంగా తమ విధులను నిర్వర్తిస్తూ కాలం వెల్లదీస్తున్నారు. స్కూల్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ తీరును ఈ ఫోటోలే నిదర్శనమని వీటిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా మహాలక్ష్మి దేవి విగ్ర ప్రతిష్టాపన మహోత్సవం

**సూర్య రెంజల్ :**



మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో శ్రీ మహాలక్ష్మి దేవి విగ్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో విగ్రహమూర్తులను భాజా భజంత్రీల, వేద పండితుల మంత్రోచ్ఛరాణాల మధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయం వద్ద విగ్రహమూర్తులకు గణపతి గౌరీ పూజతో ప్రారంభం చేపట్టి పుష్ప, ధన్య, ఫల, జల దివాసాలలో విగ్రహాలకు పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం దంపతులతో యజ్ఞ హెూమ కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం రోజున మహాలక్ష్మి దేవి విగ్ర ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంని నిర్వహించి, పూర్ణాహుతిని చేపట్టారు. విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవాన్ని పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాకులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుంది

**- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ**

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందని, టిపిసిసి జనరల్ సెక్రెటరీ, నల్గొండ జిల్లా పిసిసి అబ్జర్వర్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ అబ్జర్వర్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఎంపిక చేసేందుకు జిల్లాలోని ప్రతి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు పార్టీకి సేవలందించే వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను పార్టీ నాయకులు కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకుడు బిశ్వరంజన్ మహంతి, సుబ్రహ్మణ్యం ప్రసాద్, పిఆర్వో వెంకట్, పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## బాన్సువాడ బీసీ డిపో కమిటీ ఏర్పాటు.


**సూర్య బాన్సువాడరూరల్**

బాన్సువాడ డిపో పరిధిలోని శివశక్తి గణేష్ మండపం ప్రాంగణం లో ఆదివారం బాన్సువాడ డిపో బీసీ కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు ప్రతినిధులను ఎన్నుకున్నారు. చైర్మన్ గోకన్ శంకర్ గౌడ్,బీసీ డిపో అధ్యక్షు లుగా గోలి లక్ష్మణ్ కార్యదర్శిగా తులసి రామ్ మారుతి,న్యాయ సలహా దారులు గా బసంత్,జి.శంకర్ గౌడ్ (%ూణజ%)పి. శంకర్ (%ూణజ%)ముఖ్య సలహాదారులుగా కే.గిరిధర్, కే.మల్లయ్య,యు.సాయిలు,జి.రవీందర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్లు గా డి.గోపాల్,జి.అంబాజీ, క్యాషియర్ గా శివరతన్లనుఎన్నుకున్నారు.సభ్యులు ఐక్యంగా పనిచేసి బీసీ సిబ్బంది సమస్య ల పరిష్కారానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## బోర్లం గ్రామ ఆలయాల అభివృద్ధి కమిటీ ఎన్నిక.

**సూర్య బాన్సువాడ రూరల్**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో ఆదివారం గ్రా మ ఆలయాల అభివృద్ధి కమిటీనీ గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేయ డం జరిగింది.అధ్యక్షుడుగా బసిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మన్నె విట్టల్, కార్యదర్శిగా కాపర్తి శివరాజులు,కోశాధి కారిగా కర్ణం భాను ప్రసా ద్,గౌరవ అధ్యక్షులుగా బసిరెడ్డి హనుమంత్ రెడ్డిలను ఎన్ను కున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ఆలయాల అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.



## మాలల హక్కుల సాధనకు కృషి చేస్తా

**(మొదటి పేజి తరువాయి)**

నిరంతరం పనిచేస్తానని అన్నారు. రోస్టర్ విధానం వల్ల ప్రభుత్వ మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. కొందరు మాల జాతిని కించపరిచే విధంగా కుట్రలు పన్నుతున్నారని వాటిని తిప్పి కొట్టాలంటే ఐక్యంగా ఉండాలన్నారు. మాలల వర్గీకరణ కోసం నిరంతరంగా పోరాడుతూనే ఉంటానన్నారు.మంత్రి వివేక్ మాట్లాడు తూ...అంబేద్కర్? సూక్తులను పాటించాలి.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా బోధించు.. సమీకరించు.. పోరాడు అనే సూక్తి ప్రకారం ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. తాను జిల్లాలో సీపీగా పనిచేసే సమయంలో అందరూ సహకరించారని గుర్తు చేశారు.కానీ రాజకీయాల్లో కులవివక్షత కొనసాగుతుందని దీనిపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎందుకు ఐక్యత ఎంతో ముఖ్యమన్నారు. అనంతరం గ్రూప్ 1,2 లో ర్యాంకులు సాధించిన అభ్యర్థులను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్?,వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా మాల మహానాడు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.మంత్రి వివేక్? వెంకట స్వామి, ఎమ్మెల్యే నాగరాజును సన్మానిస్తున్న మాలమహానాడు సంఘం నాయకులు.

## జనావాసాల మధ్య పటాకుల దుకాణాలు..

**(మొదటి పేజి తరువాయి)**

అధికారులు మారుతున్నారు తప్ప ప్రెస్ నోట్ లో మార్పు ఉండటం లేదు. పత్రికలకు విడుదల చేస్తున్న ప్రెస్ నోట్ లో ఉండే నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా జిల్లా కేంద్రంలో పటాకుల దుకాణాలు నడుస్తున్నాయి. దేశంలో ఎక్కడికైనా ఏదైన ఘటన జరిగితే ఇక్కడ అధికారులు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. కిషన్ గంజ్, కుమార్ గల్లి లో కిరాణ హెూల్ సేల్ దుకాణాలు ఉండటంతో ఎప్పుడు జనాలతో రద్దీగా ఉంటుంది. టపాకాయల దుకాణాలతో జరగరాని ఘటన ఏదైనా జరిగితే అందుకు బాధ్యులు ఎవరో?జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు జనావాసాల మధ్య నడుస్తున్న టపాకాయల దుకాణాలపై చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు. చూడాలి అధికారులు ఏం చేస్తారో?

## టపాకాయల దుకాణాదారులు డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి

**- సిపి సాయి చైతన్య...**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఓ ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి వారి సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని సూచించారు.దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి అధికారిని సంప్రదిం చాలని పేర్కొన్నారు. ఎవ్వరయిన సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు 1884 మరియు రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని %జ్రూ% హెచ్చరి ంచారు. టపాకాయల దుకాణాదారులు ఈ క్రింది నిబంధనలు తప్పక పాటించాలని కోరారు.టపాకాయల దుకాణాలు సంబందిత ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలి.

**- ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు.**

లిజనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు. అదేవిధంగా కళ్యాణ మండపాలలో మరియు సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు. తాత్కాలిక టపాకాయల దుకాణాలలో ఫైర్ కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.పూర్తివివరాలతో కూడిన దరఖాస్తు ఫారంను సంబంధిత ఎ.సి.పి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## మహాధర్నా విజయవంతం చేయండి..

**సూర్య- నవీపేట్**

గోదావరి నది పరివాహక ప్రాంతాలైన కోస్లి, మిట్టపూర్, యంచ, అల్జాపూర్, నందిగాం, బినోల, నిజాంపూర్, తుంగిని, నాళేశ్వర్ గ్రామాలలో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల ముంపుకు గురైన పంటలకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని సోమవారం యంచ గ్రామంలో బాసర రహదారిపై ఉదయం 10 గంటలకు మహాధర్నా రాస్తారోకో నిర్వహించనున్నారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో ముంపు గ్రామాల రైతులు పాల్గొని విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు తెలిపారు.

# ఘనంగా సమాచార హక్కు చట్టం వారోత్సవాలు.

**-కామారెడ్డి జిల్లాలో సమాచార హక్కు చట్టం 2005 20 వార్షిక వారోత్సవాలు ఘనంగా నిర్వహించిన రాష్ట్ర డైరెక్టర్ సలీం.**

**సూర్య కామారెడ్డి టౌన్**

సమాచార హక్కు చట్టం 2005 ఇది ఒక వజ్రాయుధం ఈ చట్టం 12 అక్టోబర్ 2005న భారత పార్లమెంట్లో అమలైంది అంటే 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 3 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరకు వివిధ జిల్లాలో, ఆయా మండల కేంద్రాలలో, గ్రామాలలో, తండాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో ప్రతి పౌరుడు చట్టాల గురించి తెలుసుకోవాలని అవసరం ఉన్నది అన్నారు. భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులలో సమాచార హక్కు చట్టం కూడా ముఖ్యమైన చట్టమని తెలియజేస్తూ ప్రతి మహిళ, ప్రతి




పౌరుడు ఈ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ఈరోజు 20 వార్షిక వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కోసి రాష్ట్ర డైరెక్టర్ సలీంకు తినిపించి, యాక్టివిస్టులు,,ప్రతినిధులు ఒకరిని ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి మీడియా ఇంచార్జ్ సయ్యద్ జావిద్ జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య ఉపాధ్యక్షులు ఎంవి భాస్కర్ మహిళా అధ్యక్షురాలు న్యాయవాది ఏజిపి షబానా బేగం మహిళ కార్యదర్శి షర్ట్ ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ జోనల అధ్యక్షులు ప్రదీప్ కుమార్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, ఉపాధ్యక్షులు ఎంవి భాస్కర్, మహిళా అధ్యక్షురాలు న్యాయవాది ఏజిపి షబానా బేగం, మహిళ కార్యదర్శి సట్ల జమున, ప్రతినిధులు కామారెడ్డి జిల్లా సలహాదారులు రాజేశ్వర్, అన్వర్ గౌరీ,పంతులు రవి, మొహమ్మద్ తాహెర్, రాజంపేట మండల మొహమ్మద్అధ్యక్షులు వడ్ల అశోక్, మహిళా కార్యదర్శిలు ఫరీదా బేగం, భాగ్యలక్ష్మి, శ్రీనివాసరాజు, డైరీ లింగం తదితరులు పాల్గొని సహచట%శీ%2005-వారోత్సవాలను ఘనంగా ముగించుకున్నారు.

## ఆఫ్ మారథాన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన పరుగు పందెం క్రీడాకారులు మరోసారి సత్తా చాటారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల ఆఫ్ మారథాన్ లో క్రీడాకారిణి మనుశ్రీ మూడవ స్థానంలో నిలిచారు. అలాగే పట్టణానికి చెందిన జోష్ణ, ఠాగూర్ రన్నర్ అప్ గా నిలిచి మెడల్స్ సాధించారు. అనంతరం కోచ్ దేవుని భరత్ రాజ్ మాట్లాడుతూ పరుగు పందెం పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రానున్న రోజులలో జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆఫ్ మారథాన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండలవాసులు అభినందించారు



## తిప్పాపూర్‌లో ఘనంగా గాజుల సంబరం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఆదివారం ఏనుగు వారి రెడ్డి సంఘ మహిళలు గాజుల సంబురాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వదిన మరదళ్ల గాజులు తొడిగి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. అనంతరం మహిళలు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ గాజుల సంబురాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే సంఘ పురుషులు బావ బావ మరదలు ఒకరికొకరు తువాలాలు కప్పుకున్నారు. అనంతరం రెడ్డి సంఘ మహిళలు ఖోఖో, కబడ్డీ క్రీడలను ఉత్సాహంగా ఆడారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఏనుగు రెడ్డి సంఘ పరివార సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన జుంభారతి నవ తేజ్ కాకతీయ యూనివర్సిటీలోని ఎంబిబిఎస్ సీట్ సాధించినందున విద్యార్థిని వేల్పూర్ మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థిని ఘనంగా సన్మానించారు. విద్యార్థి తండ్రిమరణించినప్పటికీని పట్టుదలతో కష్టపడి చదివి సీటు సంపాదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేగుల రాములు, మాజీ ఉప సర్పంచ్ పిట్ల సత్యం, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బబ్బురు ప్రతాప్ ,భోజన్నయాదవ్ ,దయాకర్ ప్రభుదాస్, సౌడకాంతయ్య, నహీం ఉన్నారు.





## మహాసభను జయప్రదం చేయండి

**సూర్య- నవీపేట్**

జిల్లా ప్రతినిధుల మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ ఆదివారం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గల సిఐటియు కార్యాలయం నందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా 5వ మహాసభను ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని ఈ సభలో గత మహాసభ నుండి జరిగిన పోరాటాలు ఫలితాలపై సమీక్ష నిర్వహించుకుని, భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకోవడానికి చర్చించుకోవడంతో పాటు నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని సిఐటియు జిల్లా తెలిపినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఆంజనేయులు, క్రిస్టఫర్, సాయమ్మ, దేవకి తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో ఘనంగా బోనాల పండుగ

**సూర్య రెంజల్**



మండలంలోని బాగేపల్లి, తాడిబిలోలి తో పాటు పలు గ్రామాలలో ఆదివారం బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దసరా నవరాత్రుల తర్వాత దీపావళికి ముందు పంటలు వచ్చే సమయంలో గ్రామాలలోని గ్రామదేవతలకు ఉదయం నుండి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ, నైవేద్యాలను సమర్పిస్తూ, బోనాలను సమర్పించి, ఏటలను బలి చేసి పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ వేడుకలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాకులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తడి మరమ్మత్తు కరువు..

**సూర్య- నవీపేట్**

వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు జన్నేపల్లి పెద్ద చెరువు ముత్తడి దూకి ప్రవహించింది. నీటి ప్రవాహానికి ముత్తడి పూర్తిగా దెబ్బతిని నీరు వృధాగా పోతుంది. ఇలాగే కొనసాగితే మత్తడి పూర్తిగా దెబ్బతిని చెరువులో నీరు వృధాగా వెళ్ళిపోతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మత్తడి కి మరమ్మత్తులు నిర్వహించాలని నీటిపారుదల శాఖ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ముత్తడి కి మరమ్మత్తులు నిర్వహించి పెద్ద చెరువులో గల నీరు వృధాగా వెళ్లిపోకుండా కాపాడాలని కోరుతున్నారు.





## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలి

**సూర్య- బిక్కనూర్**

విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, గ్రామ అభివృద్ధికి, దేశాభివృద్ధికి తోడ్పడాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కెంపుల మహేశ్వరి రమేష్ దంపతుల కుమారుడు మధుసూదన్ మాస్టర్ ఆఫ్ డిగ్రీ చేయడానికి ఆస్ట్రేలియా దేశం వెళుతున్న సందర్భంగా విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శిశు రక్ష ఆస్పత్రి ఎండి డాక్టర్ విజయనంద్, బిక్కనూర్ మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, పొందుర్తి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, నాయకులు కమలాకర్, విట్టల్, కుమ్మరి చంద్రం, అలుక భూమయ్య, తుడుం స్వామి, రాజు, రాజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

**సూర్య- నవీపేట్**

నందిగాం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చాకలి గంగామణి అనారోగ్యంతో శనివారం చెంది. నిరుపేద కుటుంబమని చెందిన గంగామణి మృతి చెందిన విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న చెట్టుకింద భోజమ్మ మెమోరియల్ ట్రస్ట్, తేజస్ డిఫెన్స్ అకాడమీ మరియు జూనియర్ కాలేజ్ సంస్థల అధినేత సిహెచ్ సతీష్ రావు అంత్యక్రియల కోసం 6 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన గంగామణి అంత్యక్రియలకు 6 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన చెట్టుకింద భోజమ్మ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు సతీష్ రావు, కమలాకర్ రావు లను నందిగాం గ్రామస్తులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి.

**- మాజీ జెడ్పిటిసి సతీష్**

**సూర్య,బీర్కూర్**



ఏకాదశిని పురస్కరించుకుని మహారాష్ట్రలోని పండరిపూర్ కు, బైరాపూర్ విఠలేశ్వర మందిరం నుండి మహా పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ పేర్కొన్నారు. పాదయాత్రకు సంబంధించినటువంటి పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతిఏటా పందారిపూర్ కు మహా పాదయాత్రగా బయలుదేరి వెళ్తారని, భక్తులు పెద్ద సంఖ్యలో పాదయాత్రకు హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్కారులు, భజన కారులు పాల్గొన్నారు.

## కల్తీ... కల్తీ...మార్కెట్లో అన్నీ కల్తీయే?..జాగ్రత్త!

**సూర్య కామారెడ్డి టౌన్**



రోజువారి దినచర్యలో భాగంగా ప్రొద్దున లేచి నుండి రాత్రి నిద్రించే వరకు ప్రతి వస్తువును మార్కెట్ నుండి కొనక తప్పడం లేదు ఇప్పుడున్న పరిస్థితిలో మార్కెట్లో పాలు కల్తీ ,అల్లము కల్తీ ,దగ్గు మందు కల్తీ, ఆయిలు కల్తీ, కల్లు కల్తీ ,చివరికి తోముకుని కోల్గేట్ కల్తీ... చివరకు డబ్బు కల్తీ, ఇది నేటి సమాజంలోని పరిస్థితి. నకిలీ నోట్ల చలామణి తో పాటు నకిలీ కోల్గే ట్ వస్తువులు మార్కెట్లో చలామణి అవుతున్నాయి కావున జాగ్రత్త !

## దాడి చేసి పరారైన భర్త పై చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



తమతో పాటు పిల్లలపై దాడి చేసి పరారైన భర్త పై చర్యలు తీసుకోవాలని పిట్ల ప్రియాంక కోరారు. ఈ మేరకు ఆమె బిక్కనూర్ పోలీసులను ఆశ్రయించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన ప్రియాంక వివాహం దోమకొండ మండలానికి చెందిన పిట్ల భాస్కర్ తో గత ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల ప్రియాంక కాచాపూర్ గ్రామానికి రాగా భాస్కర్ గ్రామానికి వచ్చి భార్య ప్రియాంకతో పాటు పిల్లలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచి పరారయ్యారు.అతని ఆచూకీ కోసం పలు ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదని భార్య ప్రియాంక తెలిపారు. భాస్కర్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆయన ఆచూకీ తెలుసుకొని తమపై దాడి చేసిన భాస్కర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు కోరింది. పోలీసులకు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఆయన ఆచూకీ లభించలేదని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి భాస్కర్ ను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు.

